**కథ**

ఉదయం నిమిది గంటలు. వర్షం సన్నగా పడుతోంది. తెల్లని మారుతీ కారు ఫ్యాక్టరీ ఆవరణలోకి ప్రవేశించింది. కార్లోంచి దిగిన జనరల్ మేనేజర్ రా శేఖర్, ఫ్యాక్టరీ లోపలికెళ్ళాడు. మ్రోగుతున్న మిషన్లు, వర్కర్స్ విషెస్ మధ్య ఫ క్టరీ మొత్తం పదిహేన్నిమిషాల్లో విజిట్ చేసి ఫ్యాక్టరీ కాంపస్‌లో వున్న తన ఛాంబ ర్ బయలుదేరాడు. వర్షం పెద్దదవ్వసాగింది. పరుగులాంటి నడకతో బయటికొచ్చా డు.

# నాన్న ఉద్యోగం.. అమ్మకోసం!?

మెయిన్‌గేటు దగ్గర వాచ్‌మెన్‌తో ఎవరో గొ ప డటం గమనించి వాచ్‌మెన్‌ని పిలిచి- ''ఏ ా గొడవ?'' అనడిగాడు.

''సత్యమూర్తిగారు సార్. ఉద్యోగంలోంచి తీసే ు వెళ్ళమంటుంటే మిమ్మల్ని కలవాలని లోప లికొస్తానంటున్నాడు సార్.''

రాజశేఖర్ ఏదో చెప్పబోయేంతలో వర్షంలో తడుస్తూ అక్కడికొచ్చాడు సత్య మూర్తి.

ఏదో చెప్పబోతున్న అతని మాటల్ని విన్పించుకోకుండా తన ఛాంబర్‌కెళ్ళిపో యాడు రాజశేఖర్.

తడిసిన తల తుడుచుకుంటుంటే తలుపు తీసుకుని లోపలికొచ్చిన సత్య మూర్తి- ''రాజశేఖర్! నేను చెప్పేది ఒక్కసారి ం. ప్లీజ్'' అని ప్రాధేయపడుతుంటే..

కాలింగ్ బెల్ నొక్కి లోపలికొచ్చిన ప్యూన్‌తో ''ఎవర్నిబడితే వాళ్ళని పర్మిషన్ లేకుండా రాని ట మేనా?''

''సారీ సార్..చెబ్తున్నా విన్పించుకోకు ా ఈయనే..''

''రాజశేఖర్ గతం గుర్తులేనట్టు ప్రవర్తిం ం. నామాట ఒక్కసారి..''

''ప్లీజ్ నన్ను డిస్టబ్ చెయ్యొద్దు. నా నిర్ణయ లో మార్చుండదు.''

వయసు తారతమ్యం వదిలి రాజశేఖర్ ళ్ళ పుచ్చుకున్నాడు సత్యమూర్తి.

''మళ్ళీ నన్ను నిరుద్యోగిని చెయ్యకు. పిల్లలు న్న వాళ్ళు అన్యాయమైపోతారు'' అన్నాడు సత్యమూ

''మీరుద్యోగంలో ఉండి వాళ్ళకేం న్యాయం.చే రు గనక ఇవ్వాళ లేదని బాధపడటానికి. ముందు కా ద లండి..'' దూరంగా జరిగాడు.

లేచి నుంచున్న సత్యమూర్తి-''ఇంకెప్పు ా ఇలాంటి తప్పు చెయ్యను. ఉద్యోగం తీసేసి నా కు ం బానికన్యాయం చెయ్యకు..''

సోఫాలో కూచుని న్యూస్‌పేపర్ చూడసాగాడు జ శేఖర్.

''గతం గుర్తుంచుకుంటే నన్నిలా అవమానిం '' అంటున్న సత్యమూర్తిని ఆగమని చెయ్యి చూపుతు

''గతం..గతం..అంటారేమిటి...అది గుర్త డ బట్టే ఇవ్వాళ ఈ స్థితిలో ఉన్నాన్నేను. దయచేసి నా టైమ్ వేస్టు చెయ్యకండి. ఆలోచించి తీసుకున్న నా నిర్ణ యంలో మార్పుండదు. యూ..కెన్.గో.''

చావనీ ఆత్మాభిమానం ఆపై సత్యమూర్తిని అక్కడ నిలబడనీయలేదు.

పేపర్ పక్కన పడేసి విండోలోంచి బయటికి చూడ సాగాడు. రావడంతోనే మూడ్ అవుట్ అయిన రాజశే ఖర్. వర్షం ఉధృతమవ్వసాగింది. పగలే చీకట్లు కమ్ము కున్నాయి. సత్యమూర్తి గుర్తుచేసిన గతం రాజశేఖర్ కళ్ళ ముందు మసకగా ఆరంభమయింది.

★★★

చాలాకాలం తర్వాత తండ్రి రూపం కళ్ళ ముందు నిలబడింది. రైల్వే వర్క్‌షాప్‌లో ఫోర్‌మెన్. క్వార్టర్స్‌లో ఉండే వాళ్ళం. నాకో తమ్ముడూ, చెల్లెలూ. నాన్నెప్పుడూ ఇంటి పట్టునుండి మా ముద్దు ముచ్చట్లలో పాలు పంచుకున్న దాఖలాలు లేవు.

అలవాట్లకు బానిసైన నాన్న, నిత్యం మద్యంలో మునిగి తేలేవాడు. ఇంట్లో నిత్యదరిద్రం.

అమ్మ మెళ్ళో మంగళసూత్రాలు తప్ప, ఇంట్లో చెప్పుకోదగ్గ సామాన్లేమీ మిగల్లలేదు నాన్న.

'ఒకటో తారీఖు' ఎరచూపి, అమ్మకు లేని రోగాలు ఏకరువు పెట్టి, ఆ సింపతీతో అందిన చోటల్లా అప్పు చేజిక్కించుకుని రాత్రింబవళ్ళు మత్తులో ఉద్యోగానికెళ్ళ కుండా జీతం కోతతో జీవితంలోని దుర్భరాలన్నింటినీ రుచి చూస్తూ చూపిస్తూ తాగుడికి మాత్రం తిలోదకాలి వ్వలేకపోయాడు.

ఒకటో తారీఖు క్యాషియర్ ఆఫీసుకెళ్ళి లంచ మిచ్చి, అందరికన్నా ముందే జీతం తీసుకుని అప్పుల వాళ్ళకందకుండా ఇంటికి రాకుండా చుట్టూ చేరిన నల్గు రితో తాగుతూ, తాగిస్తూ ఏ వారానికో ఇల్లు చేరేవాడు.

మాకు అప్పులిచ్చిన వాళ్ళు 'గంగలో పారేసిన రూపాయిలా' భావించి మమ్మల్ని వెలేశారు ఓ రకంగా.

ఆరోజు.

''అమ్మా! ఈరోజే పరీక్ష ఫీజు ఫైనుతో కట్టాల్సిన ఆఖర్రోజు'' చెప్పాను పదో తరగతి చదువుతున్న నేను.

''నేనేం చేసేదిరా! ఆయన ఇంటికొచ్చి నాల్రోజుల వుతోంది. వెళ్ళి మీ నాన్ననే అడుగు'' అంది నిస్సహాయ పువిసుగుతో.

ఆ పూట స్కూలుకెళ్ళకుండా వర్క్ షాపుకెళ్ళాను. లంచ్ టైములో బయటికొచ్చిన ఓ తెలిసినాయన్ని అడగ్గా లోపలికి తీసుకెళ్ళాడు.

తప్పతాగి ఓ బెంచీ మీద స్పృహలేకుండా పడున్న నాన్నకి స్పృహ తెప్పించేసరికి గంట పట్టింది.

మత్తుగా కళ్ళు తెరిచి...''వెళ్ళి మీ అమ్మని అడుగు ఎక్కడైనా తెచ్చిమ్మను. ఒకటో తారీఖు ఎల్లుండేగా రాగానే ఇస్తానని చెప్పు'' అంటుంటే-

అటువైపుగా వచ్చిన ఒకతన్ని పిలిచి నా పరీక్ష ఫీజు సంగతి చెప్పి రెండొందలు అప్పడిగాడు.

''అంతకు ముందు తీసుకున్నవెక్కడ? ఆర్నెల్లు దాటింది'' అన్నాడతను చిరాగ్గా.

నాన్నేమీ మాట్లాడలేదు. అక్కడే దీనంగా చూస్తూ నుంచున్న నన్ను చూసి అతనేమనుకు న్నాడో ఏమో రెండొందలు తీసిచ్చాడు.

ఆ డబ్బు తీసుకుని నాతో గేటు వరకూ వచ్చి-

''వెళ్ళి మీ అమ్మని ఎక్కడైనా తెచ్చిమ్మను. మత్తు దిగిపోయింది. రాత్రికి పార్టీ ఉంది. ఈ డబ్బు కావాలి. సమయానికొచ్చి అప్పుకు అడ్డుపడ్డావు వెళ్ళు'' అనం టుంటే... మొహంమీద ఉమ్మేయాలన్నంత కసి..కోపం..

కాళ్ళీడ్చుకుంటూ ఇల్లు చేరాను. ఏడుస్తూ కూచున్న నన్ను చూశ్ళేక పక్కింటి అన్నపూర్ణగారినడిగి మొహం మీదే లేవన్పించుకొచ్చింది అమ్మ.

నాకు ఏడుపు ఆగటం లేదు. చదివిన చదువంతా ఫైనల్ పరీక్షలకొచ్చి ఆగిపోతుందేమోనన్న భయం. నా మాటలు, ఏడుపు భరించలేక అమ్మ మెళ్ళో పసుపు కొమ్ము కట్టుకుని తాళిబొట్టు తీసి నన్ను వెంటబెట్టుకుని, మార్వాడీషాపులో మూడొందలకమ్మి పరీక్ష ఫీజు కట్టింది.

పరీక్షలయ్యాయి.

ఆవేళ ఉదయం నిద్రలేవగానే విన్పించిన వార్త-తాగి ఇంటికొస్తున్న నాన్న రోడ్డుమీద యాక్సిడెం టయి మరణించడం.

పోలీసు కేసు, పోస్టుమార్టం అన్నీ ముగించుకుని శవం ఇంటికి చేరేసరికి మూడు రోజులయింది. అప్పుల వాళ్ళు తమ బాకీలు చెల్లించి శవాన్ని తీసుకెళ్ళమని ఇంటి ముందు బైఠాయించారు. తిరిగిరాని రూపాయి ఖర్చు పెట్టడం దండగ అనుకుని జరుగుతున్న రభ

సలో తామెక్కడ తలదూర్చాల్సొస్తుందేమోనని దహ నానికి ముందే తిరుగు ప్రయాణమయ్యారు ఘు వులు. అప్పులవాళ్ళ మాటలకు మా కళ్ళలో ట్టు డుగున నాన్నకోసం మిగుల్చుకున్న కన్నీళ్ళు రై పోయాయి. శవాన్ని వదిలించుకునేసరికి తాత దిగొచ్చారు.

దుర్భరంగా మారిన పరిస్థితుల్లో క్వార్టర్సు ఖాళీ చెయ్యాల్సిన అవసరం లేకుండా ఆర్నెల్లు తిరక్కుండానే కంపాసినేట్ గ్రౌండ్సులో...మా ఇంట్లో ఎవరో ఒకరికి నాన్న ఉద్యోగం వచ్చే అవకాశం వచ్చింది.

నేను ఉద్యోగంలో చేరతానని అమ్మతో అంటే...

''ఒక్కసారి ఉద్యోగంలో చేరితే నీ చదువుసాగదు. నీ భవిష్యత్తు పాదులోనే త్రుంచడం నాకిష్టం లేదు. ఇన్నాళ్ళూ అనుభవించింది చాలు. నేను ఉద్యోగం చేసి నిన్ను అభివృద్ధిలోకి తెస్తాను. నువ్వు నీ వెనకున్న వాళ్ళని పైకి తీసుకురా'' అంది అమ్మ.

అనటం కాదు. ఆ మాట అక్షరాలా నిజం చేసింది.

అమ్మకు ఆఫీసుల్లో అటెండరు ఉద్యోగం రావడం నాన్న సెటిల్మెంట్ డబ్బుతో క్రమక్రమంగా అప్పులు తీరుస్తూ మా చదువులకు అసలైన అక్షరాభ్యాసం చేయించింది అమ్మ.

మెరిట్లో నాకు ఇంజనీరింగ్ సీటు రావడం, టాటా కంపెనీలో జాబ్ రావడం, చేరిన అతి తక్కువ కాలంలో జనరల్ మేనేజర్ కావడం వెనక అహర్నిశలు శ్రమించిన 'అమ్మ' అనుకరణం కన్పిస్తుంది.

ఈ సత్యమూర్తి- అప్పట్లో రైల్వేలో కొత్త చేరాడు. మా పక్క క్వార్టర్సుకి భార్య అన్నపూర్ణతో చ్చాడు. నాన్న పోయాక పై ఆఫీసర్లతో యూనియ ద్వారా చెప్పించి అమ్మకి ఉద్యోగం రావడానికి హాయం చేశాడు. క్రమక్రమంగా అక్రమ సంపాద అలవాటై విజిలెన్సు కేసుల్లో ఇరుక్కుని ఉద్యోగం కోల ు బజా ర్నపడ్డాడు.

ఎప్పుడో మాకు సహాయం చేశాడన్న తజ్ఞతతో ఆఫీసులో అకౌంటెంటు ఉద్యోగానికి తీసుక న్నాను. ఓ సంవత్సరం బాగానే పన్జేశాడు. రెణ్ణెల్లు కంపెనీ పనిమీద జర్మనీ వెళ్ళాను. సత్యమూర్తి లెక్కలు తప్పుగా చూపించి డబ్బు మిగుల్చుకుని మరోసారి పాత వాసనలకు బానిసయ్యాడు.

చెప్పి చూసినా ఫలితం లేక కఠినమైన నిర్ణయం తీసుకున్నాను. ప్యూను లోపలికొచ్చి ''సార్! మార్కెటింగ్ మేనేజరు వచ్చారు'' అనడంతో ఆలోచన్లకు అంతరాయం కలిగింది.

మార్కెటింగ్ మేనేజర్ని పంపి స్టెనోని పిలిచి, మేటర్ డిక్టేట్ చేసి అర్జెంట్‌గా రెడీ చెయ్యమన్నాను.

గంట తర్వాత స్టెనో తెచ్చిన పేపర్స్ ఫైల్లో పెట్టుకుని సత్యమూర్తిగారింటికెళ్ళాను.

ఆ ఇంటి పరిస్థితులు, మళ్ళీ నా బాల్యాన్ని జ్ఞప్తికి తెచ్చాయి. సత్యమూర్తి నావైపు అసహనంగా చూశాడు. ఆయన భార్య అన్నపూర్ణ నన్ను కోపంగా చూసి సంబాళించుకుని-

''రా! బాబూ! శేఖర్'' అంది.

వెళ్ళి కుర్చీలో కూచుని ఫైల్లో పేపర్లు తీసి ఆమెకిచ్చాను.

''ఏమిటివి?''

''చూడండి.''

ఆతృతగా చూడసాగిందామె.

సత్యమూర్తి కళ్ళు నా వైపు ఆశగా చూశాయి. మళ్ళీ తనని ఉద్యోగంలోకి తీసుకుంటున్నట్టు ఇచ్చిన రీ అప్పాయింట్మెంట్ ఆర్డర్స్ అనుకున్నాడు గాబోలు.

''ఆయన ఉద్యోగం నాకివ్వడమేమిటయ్యా'' అందాశ్చర్యంగా.

''ఆయనకు సమర్ధత సన్నగిల్లింది గాబట్టి'' నావైపు గ్రాన్నడ్డట్టు చూశాడు సత్యమూర్తి.


''ఆంటీ మీరు డిగ్రీ చదువుకున్నారు. మేమిచ్చే జీతానికి మీరు న్యాయం చెయ్యగలరన్న నమ్మకం, మీరు తీసుకునే జీతంతో మీ కుటుంబాన్ని ఓ తీరం చేరుస్తారన్న విశ్వాసం నాకున్నాయి గాబట్టి..''

సత్యమూర్తి ఏదో చెప్పబోతుంటే..

''నేను మీతో మాట్లాడటానికి రాలేదు'' అని- ''ఆంటీ! సాధారణంగా భర్త సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ కుటుంబ సభ్యులకు ఎవరో ఒకరికి ఉద్యోగం కంపాసినేట్ గ్రౌండ్సులో ఇస్తారు. మా నాన్న పోయాక అంత కన్నా తక్కువదే అయినా మా అమ్మకి ఓ ఉద్యోగం ఇచ్చారు. మా నాన్న బ్రతికుండి బజార్నపడేసిన మా కుటుంబాన్ని అమ్మ అహర్నిశలు కష్టించి తీరం చేర్చి మమ్మల్ని నల్గురి ముందూ గౌరవంగా నిలబడేలా చేసింది. వ్యసనాలకు బానిసైన సత్యమూర్తిగార్ని ఉద్యోగంలో ఉంచడం అనవసరం అన్పించింది. ఆయన పోయాక ఇవ్వాల్సిన ఉద్యోగం ఆయన బ్రతికుండగానే మీకిస్తున్నాను. మీ కుటుంబ బాధ్యతలు స్వీకరించి ఇంకా బాల్యం వీడని మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, సత్యమూర్తిగారి పిల్లలుగా గాక అన్నపూర్ణగారి ఆణిముత్యాలు అని సగర్వంగా చెప్పుకునేలా పెంచండి. రేపే మీరొచ్చి జాయిన వ్వొచ్చు'' అని అమ్మ ఇచ్చిన స్ఫూర్తితో ఓ మంచి పని చేశానన్న తృప్తితో బయటికొచ్చాను.

రాజశేఖర్ మాటలకు అవాక్కయి నుంచున్న అన్నపూర్ణకు చేతిలో కాగితాలు చీకటిలో వెలుగులా కన్పించాయి.

★



ఎం.వెంకటేశ్వరరావు